## తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు

కాజీపేట, డిసెంబర్5: కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి మంగళవారం న్యాయమూర్తి జైలు శిక్ష, మరో ఐదుగురికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ సీఐ సుజాత తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్య కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి మద్యం తాగి వాహనాలను నడుపుతున్న ఏడుగురిని పట్టుకున్నాం. కోర్టు కానిస్టేబుల్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి విద్యాసాగర్ రావు ఎదుట నిందితులను హాజరు పరిచాం. న్యాయమూర్తి బానోత్ భీముడు, మహ్మద్ సర్దార్‌కు రెండు రోజుల జైలు, మరో ఐదుగురికి రూ. 7,600 జరిమానాలు విధించారు. జైలు శిక్ష పడిన ఇద్దరిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించి, జరిమానాలు చెల్లించిన ఐదుగురిని వదిలిపెట్టినట్లు సీఐ తెలిపారు.

**11 మందికి జరిమానా**

సుబేదారి: హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేష న్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 11 మందికి రూ. 1,14,800 జరిమానా విధించిన ట్లు ఇన్‌స్పెక్టర్ జీ సీతారెడ్డి తెలిపారు. డ్రైవింగ్ లైసె న్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి రూ. 3800 జరిమానా వేసినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చెన్నారావుపేట, డిసెంబర్5: మండలంలోని జల్లి గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. దుగ్గొండి మండలం మందపల్లి గ్రామానికి చెందిన వరికెల కృష్ణాకర్, అతని స్నేహితుడు బైక్‌పై నర్సంపేట నుంచి నెక్కొండకు వెళ్తుండగా జల్లి గ్రామ సమీపంలో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ఎడ్లబండిని ఢీకొట్టారు. కృష్ణాకర్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు నర్సంపేటలోని దవాఖానాకు తరలించారు.

# సాహివాల్ జాతి ఆవులు ఎంతో మేలు

### *జిల్లా పశువైద్యాధికారి బాలకృష్ణ*

నర్సంపేట, డిసెంబర్ 5: సాహివాల్ జాతి ఆవులతో పాల దిగుబడి పెరుగుతుందని, రైతులకు మేలు కలుగుతుందని జిల్లా పశువైద్యాధికారి బాలకృష్ణ అన్నారు. నర్సంపేట ప్రాంతీయ పశువైద్యశాలలోని కృత్రిమ పిండోత్పత్తి ప్రయోగశాలలో కృత్రిమ పిండాల మార్పిడీ చేసేందుకు మంగళవారం ఆవులను పరీక్షించి, వాటిని ఎదకు తెప్పించేందుకు పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఆవులను పరీక్షించి, పిండ మార్పిడీకి అనుకూలంగా ఉన్న 15 ఆవులను ఎంపిక చేసి, వీటన్నింటినీ ఒకే రోజు ఎదకు తెప్పించేలా చికిత్స అందించామన్నారు. ఈ నెల 14న ఎదకు వస్తాయని, వీటిని తిరిగి 21వ తేదీ పరీక్షించి కృత్రిమంగా అభివృద్ధి చేసిన సాహివాల్ ఆడ దూడల పిండాలను ఆవుల గర్భాశయంలో ప్రవేశపెట్టి చూలు నిలిచేలా చేస్తామన్నారు. ఈ పద్ధతి ద్వారా పుట్టిన దూడలు పెద్దవై ఈనిన తర్వాత కనీసం రోజుకు 8 నుంచి 10 లీటర్ల పాలిచ్చే సామర్థ్యం కలిగి ఉంటాయని వివరించారు. ఒక ఈత కా లంలో 3 వేల నుంచి 4 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతాయన్నారు. ఈ పద్ధతిని రైతులు ఎక్కువగా ఉపయోగించాలని కోరారు. దీనివల్ల భవిష్యత్‌లో పాల దిగుబడి పెరుగుతుందన్నారు. శాస్త్రవేత్త రామచంద్రారెడ్డి, డాక్టర్ బీవీఎన్‌రెడ్డి, డాక్టర్ శ్రీలక్ష్మి, రబ్బాని, కోడం అన్వేశ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పశువైద్యాధికారి

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

సంగెం, డిసెంబర్5: అప్పుల బాధతో ఒకరు ఆత్మహత్యాయత్నం చేసుకోగా, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తీగరాజుపల్లి గ్రామా నికి చెందిన కర్జుగుత్త బాబురావు(50) రెండేళ్ల క్రితం ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల అప్పు చేశాడు. మిత్తి పెరగడంతో పాటు పంట సరిగ్గా రాకపోవడంతో దిగాలు పడుతుండేవాడు. ఈ క్రమంలో ఈ నెల 4వ తేదీన ఇంట్లో పురుగుల మందు తాగగా, కుటుంబసభ్యులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. దీంతో గ్రామంలో విషాదం అలుముకుంది. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎం భరత్ తెలిపారు.

## పీజీ వైద్యుడిపై రేడియాలజీ సిబ్బంది ఫిర్యాదు

వరంగల్ చౌరస్తా, డిసెంబర్5: తమతో దురుసుగా ప్రవర్తించడంతో పాటు దాడికి యత్నించిన పీజీ వైద్య విద్యార్థిపై చర్యలు తీసుకోవాలని రేడియాలజీ విభాగం సి బ్బంది ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి ఎమర్జెన్సీ చికిత్స కోసం వచ్చిన మెడికో లీగల్ కేసు(ఎంఎల్‌సీ) బాధితుడి ఛాతి భాగాన్ని ఎక్స్‌రే తీయాలని ఆర్థోపెడిక్ పీజీ వైద్యవిద్యార్థి వెంకట్ రేడియాలజీ విభా గం ఉద్యోగి అబ్దుల్ అబీద్‌ని ఆదేశించాడు. క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ (సీఎంఒ) సంతకం లేదని ఎక్స్‌రే తీయడానికి అంగీకరించలేదు. దీంతో పీజీ విద్యార్థి రేడియా లజీ విభాగం సిబ్బందిని దూషించడంతో పాటు పేషెంట్ అటెండెంట్లను ఉసిగొలిపి దాడి చేయించే యత్నం చేశాడని ఆరోపి స్తూ మంగళవారం ఎంజీఎం సూపరింటెండెంట్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

ఖానాపురం, డిసెంబర్ 5: మండలంలోని బుధరావుపేటలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని మోడల్ స్కూల్ సమీపంలో కొందరు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు చేశాం. పేకాడుతున్న ఇదే గ్రామానికి చెందిన జాన్ షరీఫ్, బోలేమియా, రహీమ్, జిలానీ, ఖాసిమ్, హుస్నూర్‌షా, జుబెర్‌లను పట్టుకున్నాం. వారి వద్ద నుంచి రూ.3వేల నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


పట్టుబడిన పేకాటరాయుళ్లు

## వాహనం ఢీకొని యాచకుడి మృతి

నర్సంపేటరూరల్, డిసెంబర్ 5: వాహనం ఢీకొని యాచకుడు మృతి చెందిన ఘటన రాజుపేట శివారు నర్సంపేట-మల్లంపల్లి 365 జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. 50 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన ఓ యాచకుడు మంగళవారం రాత్రి వర్షంలో కాలినడకన ముత్తోజిపేట నుంచి నర్సంపేటకు వెళ్తున్నాడు. రాజుపేట శివారు కల్లుమండవ సమీపంలో జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం అతడిని ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని నర్సంపేట మార్చురీకి తరలించారు.

## గ్యాస్ లీకేజీతో చెలరేగిన మంటలు

కమలాపూర్, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో శనిగరపు రమేశ్ ఇంట్లో గ్యాస్ లీకేజీ అయి మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు దగ్ధమయ్యాయి. లీకైన గ్యాస్ సిలిండర్‌ను మంటలు ఆర్పేయడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేద న్నారు. పేద కుటుంబం కావడంతో ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## గాంధీజీ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కేసు


ధ్వంసమైన గాంధీజీ విగ్రహం

హసన్‌పర్తి, డిసెంబర్ 5: గాంధీజీ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదైంది. సీఐ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జయగిరికి చెందిన పిట్టల అజయ్, చింత వెంకటేశ్, గీకురు శివాజీ, యాటకాల కుమార్ సోమవారం రాత్రి మద్యం మత్తులో గాంధీజీ విగ్రహం పైకెక్కి సెల్ఫీ దిగుతుండగా విగ్రహం కుడిచేయి విరిగి కింద పడింది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ బొల్లవేని రాణి మంగళవారం గాంధీజీ విగ్రహాన్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## 'నూతన బోధనా పద్ధతులు అవలంబించాలి'

జనగామ చౌరస్తా, డిసెంబర్ 5 : జనగామ పట్టణ కేంద్రంలోని ధర్మకంచ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 60మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ అధికారి వంగాల రాజేందర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనను సులభతరం చేయడానికి ఉపాధ్యాయులు నూతన బోధన పద్ధతులను అవలంబిస్తూ పాఠ్యాంశాలు బోధించాలని తెలిపారు. తరగతుల వారీగా విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, సంతోష్‌కుమార్, సీఆర్పీలు పాల్గొన్నారు.

## రాజవరం.. కన్నీటిసంద్రం

- **జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి మృతికి ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, వివిధ పార్టీల నేతల నివాళి**
- **పాగాల కుటుంబ సభ్యులకు పరామర్శ**

స్టేషన్ ఘన్‌పూర్/చిల్పూరు, డిసెంబర్ 5 : తెలంగాణ ఉద్యమకారుడు, జడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు విషాదంలో మునిగిపోయారు. సంపత్‌రెడ్డి స్వగ్రామమైన చిల్పూరు మండలం రాజవరంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. రాజవరంలోని వారి వ్యవసాయ క్షేత్రంలో వేలాది మంది ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. సంపత్‌రెడ్డి మృతదేహాన్ని చూసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుంచి రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివచ్చారు. అంతిమయాత్రలో స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని పాడె మోశారు. సంపత్‌రెడ్డికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వీరిలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, జనగామ మున్సిపల్ చైర్మన్ జమున, హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, వైద్య విధానపరిషత్ జిల్లా అధికారి డాక్టర్ సుగుణాకర్ రాజు, డాక్టర్ రాజమౌళి, మాదాసు వెంకటేశ్, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, జడ్పీటీసీలు మారపాక రవి, ఇల్లందుల బేబీ శ్రీనివాస్, గుడి వంశీధర్ రెడ్డి, పిట్టల శ్రీలతా సత్యనారాయణ, చాడ సరిత, బొల్లం అజయ్, ఎంపీపీలు కందుల రేఖా గట్టయ్య, రడపాక సుదర్శన్, చిట్ల జయశ్రీ, నిమ్మ కవిత, సమ్మిరెడ్డి, సరిత, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, రాజేశ్‌నాయక్, రాపోలు మధుసూదన్ రెడ్డి, నీల గట్టయ్య తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**



★**మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి** తక్కువ ధరలో ప్లాట్లు. 2 లక్షలకే 121 చ||గజాల ప్లాట్, యాదాద్రి దగ్గర @ ఆలేరు. ఫెన్సింగ్, గేట్, సెక్యూరిటీ. Cont: 8008091512.
NT-313035

**WANTED**




★**రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల** ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356

**లోన్స్**

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-00

**CHANGE OF NAME**

★I, **AHMED MOHAMMED, S/o. FAKEER SAHAB,** R/o. H.No. 5-2-66/1, Bokkalagadda, Hanamkonda, Warangal Urban, T.S., - 506001, India have Changed my name to **AHMED MIYAN** and solemnly declare.
NTW-00

**CHANGE OF NAME**

★I, **GOUSIYA BEGUM, W/o. AHMED MIYAN,** R/o. H.No. 5-2-66/1, Bokkalagadda, Hanamkonda, Warangal Urban, T.S., - 506001, India have Changed my name to **GHOUSIA BEGUM** and solemnly declare.
NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565